
www.prajasakti.com

# ప్రజాశక్తి

ఆదివారం 5 మార్చి 2023

5

కాకినాడ



## పారదర్శకంగా నన్నయ ఆన్‌లైన్ పరీక్ష

ప్రజాశక్తి-పిఠాపురం

నన్నయ విశ్వవిద్యాలయం మూడో సెమిస్టర్ పరీక్షలు సరైన నిబంధనలతో పారదర్శకంగా నిర్వహించినట్లు అక్కు స్పోర్ట్స్ బోర్డు సభ్యుడు, ఎపి అనుబంధకాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మహ్మద్ హబీబ్ బాషా తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయం ఆన్‌లైన్ ప్రశ్నపత్రాన్ని తొలిసారి అమలు చేసిందన్నారు. ఈ విధానం ద్వారా ప్రశ్నపత్రం లీకేజీకి అవకాశం ఉండదన్నారు. పట్టణంలో స్థానిక సూర్యరాయ డిగ్రీ కళాశాల, సిబిఆర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిసి కెమేరాల పర్యవేక్షణలో, హైస్పీడ్ ప్రింటర్, ఆటోమేటిక్ జనరేటర్ల సాయంతో చాలా కట్టుదిట్టంగా సెమిస్టర్ పరీక్షలను నిర్వహించినట్లు చెప్పారు. విసి కెవిఆర్ ప్రసాదరాజు, విశ్వవిద్యాలయాన్ని అభివద్ధి చేయడానికి వినూత్న పద్ధతులను అనుసరిస్తున్నారన్నారు.

# గ్యాస్ ధరల పెంపుపై ధర్నాలు

ప్రజాశక్తి-కాకినాడ, కాకినాడ రూరల్

కేంద్రంలోని బిజెపి పాలకులు తాజాగా మరోసారి పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని శనివారం స్థానిక జిజిహెచ్ సమీపంలో మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు కె.సత్తిరాజు మాట్లాడుతూ బిజెపి పాలకులు సామాన్యులపై నిరంతరం భారాలు మోపుతూ సంపన్నులకు వరాలు కురిపిస్తున్నారని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నా మన దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతూనే ఉన్నారని తెలిపారు. ప్రైవేటు ఆయిల్ కంపెనీల ప్రయోజనాలను తప్ప ఈ పాలకులకు సామాన్యుల గోడు పట్టడం లేదన్నారు. 2014లో రూ.400 ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1,150 దాటిందని, ఇదేనా బిజెపి మోడీ ఘనత అని ఎద్దేవా చేశారు. మహిళల కంటిలో పొగ చూడలేమని ప్రగల్భాలు పలికిన మోడీయులు సామాన్యులతో కంట నీరు పెట్టిస్తున్నారని వాపోయారు. జిఎస్‌టి గురించి గొప్పగా చెబుతున్న ఈ పాలకులు పెట్రోల్ డీజిల్ గ్యాస్‌లను జిఎస్‌టి పరిధిలోకి ఎందుకు తీసుకురాలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా గాడిమొగ నుండి కారుచౌకగా గ్యాస్ గుజరాత్ కు తరలించుకు పోతున్నా రాష్ట్ర పాలకులు మాట్లాడడం లేదు సరికదా కేంద్ర బిజెపికి వంత పాడుతున్నారని విమర్శించారు. పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. భారాలు వేస్తున్న పాలకులకు ప్రజలే తగిన గుణపాఠం త్వరలోనే చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకట రమణ, నగర సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, మలక వెంకట రమణ, వెంకట్రావు, సిహెచ్.విజయ్ కుమార్, ఏసూరి శ్రీనివాస్, పెన్షనర్ల సంఘం నాయకులు సిహెచ్. సత్యనారాయణ రాజుతో పాటు సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు పుష్ప, ఏసు, దుంపల ప్రసాద్, అప్పారావు, వర్మ, ఏసూరి శంకర్, ఎం.కుమారి, సత్యవతి, సూర్యారావు, చిట్టిబాబు, కంపా శ్రీనివాస్, సింహాచలం, విజయమ్మ, శ్రీదేవి, లక్ష్మి పాల్గొన్నారు.



కాకినాడ జిజిహెచ్ సమీపంలో..



ఇంద్రపాలెంలో..

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఇంద్రపాలెం జెడ్ బ్రిడ్జ్, అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద శనివారం మహిళలు పెద్ద ఎత్తున గ్యాస్ సిలెండర్‌లతో, కట్టెలపొయ్యితో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రపాలెం శాఖా కార్యదర్శి సిహెచ్.విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై రాయితీ ఇచ్చేదని, రాయితీ మినహాయించుకునే మనం సిలిండర్ ధర చెల్లించేవారమన్నారు. కాలం గడిచే కొద్దీ ఆ రాయితీని వినియోగదారుల బ్యాంక్ ఖాతాలో నేరుగా వేస్తామని కేంద్రం నమ్మబలికి కొంతకాలం రాయితీ వేసిన తరువాత ఆ రాయితీని నామమాత్రం చేసారన్నారు. ఫలితంగా సిలిండర్ ధర విపరీతంగా పెరిగి పోయిందని ఇందంతా వినియోగదారులే నేడు భరించాల్సి వస్తోందన్నారు. పెంచిన ధర తగ్గించాలని అజయ్‌కుమార్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వి.చంద్రరావు, జి.పద్మ, యం.లక్ష్మి, పి.నాగదేవి, సిహెచ్.త్రిమూర్తులు, ఎ.శివ, డి.దేవుడమ్మ, ఎం.అమ్మాజీ, సిహెచ్.మహాలక్ష్మి, వి.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలికోన్నత పాఠశాలలో ఆర్‌జెడి తనిఖీలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను శనివారం విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి ఆకస్మికంగా పరిశీలించారు. ఇటీవల ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు మంజూరు చేసిన బైజూస్ ట్యాబ్‌ల పనితీరుపై సమీక్షించారు. బైజూస్ ట్యాబ్‌లు వినియోగం తప్పనిసరిగా 10 వేల నిమిషాలకు పెంచాలని, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం మీనా మాధురిని ఆదేశించారు. బైజూస్ కంటెంట్ వినియోగ విషయంలో ఉపాధ్యాయులు విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థులతో సమావేశమై వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో సిలబ్‌సను పూర్తి చేయాలని, పదో తరగతి విద్యార్థుల పట్ల తగిన శ్రద్ధ తీసుకు త్వరలో జరిగే ప్రీ ఫైనల్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లోనూ విద్యార్థులు అత్యధిక మార్కులు పొందే విధంగా కషి చేయాలని, అవసరమైతే అదనపు క్లాసులు నిర్వహించి పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు పొందే విధంగా చూడాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా చూడాలన్నారు. ఇప్పటికే సిలబస్ నోట్స్ కరెక్షన్, బైజూస్ కంటెంట్ వినియోగం, నాడు-నేడు మొదలగు అంశాలపై ఆర్‌జెడి నాగమణి సమీక్షించారు. అనంతరం టిఎల్‌ఎమ్, శానిటేషన్ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. బైజూస్ కంటెంట్ వినియోగంలో 16 వేల నిమిషాలు సాధించిన వాసంశెట్టి పద్మినిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఇఒ శివ రామకృష్ణయ్య, పాఠశాల హెచ్‌ఎం మీనా మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


యాప్ వినియోగాన్ని పరిశీలిస్తున్న ఆర్‌జెసి

# గృహ నిర్మాణాల వేగాన్ని పెంచండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పేదలందరికీ ఇళ్లు పథకంలో ఇళ్ల నిర్మాణంలో మరింత వేగం పెంచాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్. నాగనరసింహారావు అధికారులను ఆదేశించారు. శనివారంకార్పొరేషన్ కార్యాలయంలో నగరపాలక సంస్థ, హౌసింగ్, స్పెషల్ ఆఫీసర్లతో గహనిర్మాణ ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరగిరి లేఅవుట్‌లో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం జరుగుతున్నందున అక్కడ డిమాండ్‌కు అనుగుణంగా ఇటుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే అక్కడ ఇటుకల పరిశ్రమ అందుబాటులో ఉన్నప్పటికీ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పెంచాల్సిన ఆవశ్యకతను దష్టిలో ఉంచుకుని వీటిని తయారు చేసే బ్రిక్ ఇండస్ట్రీలను సంప్రదించాలని సూచించారు. ఏ దశలోనూ నిర్మాణాలు మందగించకుండా చూడాలన్నారు. ఎంతో మంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నందున అన్ని అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. గృహనిర్మాణ లబ్ధిదారులుగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు సంబంధించి నాలుగువేల మందికి రూ.35 వేల బ్యాంకు లింకేజీ అందాల్సి ఉందని, దీనిపై కూడా ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆయన ఆదేశించారు. ఇంకా అగ్రిమెంట్లు చేసుకోని లబ్ధిదారును స్వయంగా కలిసి కొమరగిరి లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణ ప్రగతిని, భవిష్యత్‌లో ఆ ప్రాంతం మరో టౌన్‌షిప్‌గా అభివద్ధి చెందబోతున్న అంశాన్ని వివరించి ప్రోత్సహించాలని ప్రత్యేకాధికారులకు సూచనలు ఇచ్చారు. కాంట్రాక్టర్ల బిల్లులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఎప్పటికప్పుడు ప్రక్రియ వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో గహనిర్మాణ శాఖ ఇఇ గుప్తా, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఒ మానే కృష్ణమోహన్, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

## ప్రగతి కళాశాలలో స్పైడ్స్-2023

ప్రజాశక్తి-గండేపల్లి

స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో 'స్పైడ్స్ 2023'లో భాగంగా పలు విభాగాల ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమాల్లో శనివారం కళాశాల చైర్మన్ డాక్టర్ పి.కృష్ణారావు మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విద్యలో ప్రయోగాత్మక పరిజ్ఞానం విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వివిద విభాగాల విభాగాధిపతులు మాట్లాడుతూ, స్పైడ్స్ 2023లో మొత్తం 5,643 మంది విద్యార్థులు రిజిష్టరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం.వి. హరనాధబాబు, డైరక్టర్ డాక్టర్ ఎస్.శంభు ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.నరేష్ పాల్గొన్నారు.

# పని ప్రదేశంలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పని ప్రదేశంలో కార్మికులు, ఉద్యోగులు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాలకు తావులేకుండా విధులు నిర్వహించాలని సామర్లకోట రాక్ సిరామిక్స్ ప్లాంట్ హెడ్ ఆపరేషన్స్ శశ్వత్ కుమార్ మహాపాత్ర సూచించారు. స్థానిక రాక్ సిరామిక్స్ ఇండియా పరిశ్రమలో 52వ జాతీయ భద్రతా వారోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్లాంట్ హెడ్ ఆపరేషన్స్ శశ్వత్ కుమార్ మహాపాత్ర జాతీయ భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తెరిగి కర్మాగారాల్లో పని చేసేటప్పుడు ఎల్లప్పుడూ భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతా పరికరాలు విధిగా ధరించాలని, తద్వారా ప్రమాదాలను నివారించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కార్మికులందరితో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సప్లయ్ చైన్ మేనేజ్మెంట్ రాజేంద్ర సింగ్ మాన్ మాట్లాడుతూ ప్రతి కార్మికుడూ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. హెచ్‌ఆర్ హెడ్ టి.నీరజ్ కుమార్ మాట్లాడుతూ భద్రత పరమైన అంశాలలో ప్రతి ఒక్కరు పాల్గొని సమిష్టి కషితో జీరో ఆక్సిడెంట్స్ దిశగా పాటు పడాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సేఫ్టీ మేనేజర్ బాలాజీ వారి యొక్క బందాన్ని పరిశ్రమ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టైల్స్ డీజీఎం వినోద్, సానిటరీ వేర్ హెడ్ రాఘవరావు, అకౌంట్స్ హెడ్ నటరాజ్, పర్చేజ్ హెడ్ వెంకటేశ్వరరావు, పి ఆర్ ఓ వి జి ఎస్ కుమార్, నదరు కార్మికులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి-కాకినాడ

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విబివిఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్ అధ్వర్యంలో జగన్నాథపురం ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో శనివారం వివిధ పోటీలు నిర్వహించారు. సైన్స్ నమూనాలు, సైన్స్ క్విజ్, సైన్స్ రంగోలి, చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోట్లంక సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ శాస్త్రవేత్తలుగా ఎదగాలని తెలిపారు. సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. నిజజీవితంలో సంఘటనలను సైన్స్ దృష్టిలో ఆలోచించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్తమ లక్ష్యాలను అందుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్‌ఎం ఎంఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పరిశోధనతో దేశాభివద్ధి సాధ్యమన్నారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్స్ పట్ల ఆసక్తి పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు సహకరిస్తాయని తెలిపారు. డి.ఎమ్.కె మూర్తి మాట్లాడుతూ సి.వి రామన్ అందరికి ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంవిఎస్.రామకష్ణ, బి.సంపత్‌కుమార్, జి.శ్రీనివాస్, సిహెచ్.శ్రీహరి రావు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు

ప్రజాశక్తి-కరప

ప్రజా ప్రతినిధులు అధికారులు ఇళ్లపట్టాలు పొందిన లబ్ధిదారులను చైతన్యపరిచి గహ నిర్మాణాలు చేపట్టేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిడిఒ కర్రే సప్న ఆధ్వర్యంలో ఎంపిపి పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్ఎ కన్నబాబు మాట్లాడారు. కొన్ని శాఖల పనితీరుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కూరాడ సర్పంచ్ మాట్లాడుతూ నీటి ఎద్దడిపై అధికారులు అందరూ దష్టి పెట్టాలని సరైన సమయంలో సాగు నీరు సరఫరా చేయాలని లేని పక్షంలో రైతుకు గుప్పెడు గింజలు దక్కవని విన్నవించుకున్నారు. దీంతో ఎంఎల్ఎ కన్నబాబు మాట్లాడుతూ కరప సెంటర్ లేఔట్‌లో ప్రస్తుతం 6,185 మందికి పట్టాలు అందించామని, కాకినాడ రూరల్ ప్రాంతంలోని లబ్ధిదారులకు నడకుదురులో ఉన్న సుమారు 200 ఎకరాలు భూములను గహ నిర్మాణాలకు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. లబ్ధిదారులు గహ నిర్మాణాలు చేపట్టాలా హౌసింగ్, గ్రామీణ ఉపాధి అధికారులు లబ్ధిదారులకు ఎటువంటి సాంకేతిక అసౌకర్యాలు కలగకుండా నిధులు మంజూర సహకరించి లబ్ధిదారులు సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సుబ్బారావు, తహశీల్దారు పి.శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి బి.రాఘవులు, ఎస్ఐ ఎన్.రామకష్ణ, సూపరింటెండెంట్ జి.భీమ్‌శంకర్, ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సత్యదేవుని దర్శించుకున్న సింధు

ప్రజాశక్తి-అన్నవరం

ఇండియన్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి.సింధు అన్నవరం కొండపైకి ఇచ్చేశారు. సింధుకు ప్రోటోకాల్ సౌకర్యం ఉన్నా క్యూ లైన్‌లో వెళ్లి సత్యదేవుని దర్శించి కోవడం విశేషం.

## సోమవారం నుంచి సోషల్ ఆడిట్

ప్రజాశక్తి-తాళ్లరేవు

ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి సోమవారం నుంచి ఆయా ఎస్ఆర్‌పిలు సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎం.అనుపమ తెలిపారు. ఈ సందర్భంగా మండల ఉపాధి హామీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ చేసేందుకు ఎస్ఆర్‌పిలు అవగాహన సదస్సు నిర్వహించారు.

## విశాఖలో పేషెంట్‌కు పెన్షన్ పంపిణీ

ప్రజాశక్తి -కరప

విశాఖపట్నంలో ఉన్న పేషెంట్ కు పెన్షన్ పంపిణీ చేసినట్లు నడకుదురు గ్రామ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందం తెలిపారు. కరప మండలం నడకుదురు గ్రామానికి చెందిన జి.దుర్గాప్రసాద్ కిడ్నీల వ్యాధితో బాధ పడుతూ విశాఖపట్నంలో కేర్ హాస్పిటల్‌లో డయాలసిస్ చేయించుకుంటూ అక్కడే ఒక రూమును అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. గ్రామంలో పెన్షన్ పంపిణీ నిమిత్తం లబ్ధిదారుడైన దుర్గాప్రసాద్ విశాఖపట్నంలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ అక్కడికి వెళ్లి పేషంట్‌కు పెన్షన్ రూ.10,000ను అందజేశారు.

## రత్నగిరి ఇన్‌ఛార్జి ఇఒగా ఆజాద్

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం దేవస్థానం ఇన్‌ఛార్జి ఇఒగా చంద్రశేఖర్ ఆజాద్ శనివారం కొండపైన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇఒ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రత్నగిరి కొండపైన శానిటేషన్ సమస్యలు తలెత్తితే సహించేది లేదన్నారు. యాత్రికుల కనీస సౌకర్యాల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. తొలుత ఇఒ ఆజాద్ క్షేత్ర స్థాయిలో కొన్ని విభాగాలను పరిశీలించారు.

## 6న కలెక్టరేట్‌లో స్పందన

ప్రజాశక్తి కాకినాడ

మార్చి నెల మొదటి సోమవారం 6వ తేదీన స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకరణ కార్యక్రమం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9-30 గంటల నుండి జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.కతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు, జిల్లా అధికారులు ఈ అంశాన్ని గమనించాలని ఆమె కోరారు.

## సెజ్ గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్

ప్రజాశక్తి-అన్నవరం

తొండంగి మండలం లోని ఎవి.నగరం, పెరుమాళ్లపురం పంచాయతీల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్త కుప్పలను శుభ్రం చేసే భారీ కార్యక్రమాన్ని అరబిందో ఫార్మా ఫౌండేషన్ చేపట్టింది. ఏళ్లుగా మేట వేసుకుపోయిన చెత్తను తొలగించడం తో పాటు ఇకపై పరిసరాల పరిశుభ్రత కోసం పారిశుధ్య నిర్వహణ కూడా అరబిందో ఫార్మా ఫౌండేషన్ చేపట్టనుంది. శనివారం తొండంగి మండలం పంచాయితీలోని రాజీవ్ నగరం గ్రామం నుండి గడ్డిపేట గ్రామం వరకూ చెత్త మేట లను శుభ్రం చేశారు. రహదారి ఇరుపక్కలా ప్లాస్టిక్ వ్యర్థాలు, తడి చెత్త, పొడి చెత్త మరియు జంతు కళేబరాలను తొలగించారు.

## కార్టూన్ 'నిజం'





వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

## 106 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -కోటనందూరు

అల్లిపూడిలో శనివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరంలో 106 మందికి విజయవాడకు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వైవి రావు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కొంతమంది గుండె బలహీనంగా ఉన్న వారిని విజయవాడకు ఆసుపత్రికి ఉన్నత వైద్యం కోసం తరలించారు. వైసిపి మండల కన్వీనర్ చింతకాయల చినబాబు యూత్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లగుడు శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు జగటాలకోట సత్తిబాబు, గ్రామ ఉపసర్పంచ్ చిట్టిబాబు, వైద్య సహాయకులు సీతారాం పాల్గొన్నారు.

# చట్టాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం, కాకినాడ

ప్రతి మహిళా మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే పూర్తిస్థాయిలో న్యాయం పొందగలుగుతారని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హర్షవర్ధన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర అధ్యక్షతన శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళల చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. సత్వర న్యాయ పరిష్కారానికి లోక్ అదాలత్‌లు ఏ విధంగా ఉపయోగపడుతున్నది వివరించారు. జూనియర్ సివిల్ జడ్జి బుల్లెమ్మ మాట్లాడుతూ ప్రతి మహిళా చదువుకోవాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, సమాజంలో అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మహిళల హక్కులు, మహిళా చట్టాలపై అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ న్యాయవాదులు మడికి రాంబాబు, రాగం కామేశ్వరరావు, కందుల వెంకటాచలం, అత్తిలి ప్రభూజి, గణేష్, ప్రసాద్, చంటి, విశాలాక్షి, సత్యవతి, పారా లీగల్ వాలంటీర్లు నూతలపాటి అప్పలకొండ, భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి, లక్ష్మి, భాస్కరరావు, వెంకటలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి పాల్గొన్నారు.

జనాభాలో సగం ఉన్న మహిళలను గౌరవిస్తేనే సమాజం బాగుంటుందని వినియోగ దారుల రక్షణ కమిషన్ సభ్యురాలు చెక్క సుశీ ఆదిత్య కుమార్ పేర్కొన్నారు. కాకినాడలోని రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చట్టాలు ఎంత పటిష్టంగా ఉన్నా ఇంకా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రేమ పేరిట అమ్మాయిలపై నిత్యం ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతున్నాయని ఇది చాలా బాధాకరమని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు ఆడపిల్లలకు జాగ్రత్తలు చెప్పడంతో పాటు మగ పిల్లలను కూడా సరైన విధానంతో పెంచాలన్నారు. డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ అంతా సుభిక్షంగా ఉంటుందన్నారు. నేడు మహిళలు విద్య, వైద్య, పారిశ్రామిక, ఉపాధి, పరిశోధన రంగాల్లో ముందుకు సాగుతుండడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో చెక్క సుశీ ఆదిత్య కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విజయ్ కుమార్, సత్యవాణి, జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు, ఎస్.శ్రీనగేష్, డాక్టర్ శిరీష, రేలంగి బాపిరాజు, రాజా, చింతపల్లి సుబ్బారావు, రాఘవరావు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి బుల్లెమ్మ

# ఆదిత్యలో ఘనంగా ఎచీవర్స్ డే

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో 2022-23 విద్యా సంవత్సరంలో ఫైనల్ ఇయర్ చదువుతూ వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు శనివారం సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ బి.టెక్ పట్టాతో పాటు మంచి కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం అనేది ఆదిత్య ఆశయమని, ఆ విధంగా విజయం పొందిన విద్యార్థుల తల్లితండ్రులకు ఆదిత్య యాజమాన్యం వినూత్న రీతిలో అభినందన పూర్వక సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థలు మూడున్నర దశాబ్దాలుగా కెజి నుంచి పీజీ వరకు నాణ్యమైన క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలను, విశ్వాసాన్ని పొందుతూ రాష్ట్రంలోని విద్యార్థులకే కాక దేశ, విదేశాల్లో ఎందరో విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ఇచ్చినట్టు చెప్పారుర. మంచి కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలు కూడా పొందేలా చేసి వారి జీవితాలకు బంగారు బాటలు వేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఇంజినీరింగ్‌లో ప్రవేశించిన నాడు అన్న మాట ప్రకారం డిగ్రీ పట్టాతో పాటు మంచి ఉద్యోగ నియామక పత్రాలతో బయకు పంపిస్తామనే మాటను ఎప్పటిలాగే నిజం చేస్తూ అందుకు తమ వంతు సహకారాన్ని అందించిన విద్యార్థుల తల్లిదండ్రులను అభినందిస్తూ సన్మానించినట్టు చెప్పారు. విజేతలకు ఆర్థిక క్రమశిక్షణ అవసరమని, వారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిచాలని సూచించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, వాస్తవ జీవితంలో జీవించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ దోలా సంజయ్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, పాల్గొన్నారు.


తల్లిదండ్రులను సత్కరిస్తున్న ఆదిత్య సిబ్బంది

## 'లైఫ్‌లైన్'లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ లైఫ్ లైన్ మల్టీ లెవల్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఒక ప్రమాదంలో యువకునికి పూర్తిగా చేతి వేళ్లు తెగిపడగా శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా అమర్చారు. ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీహర్ష, ఆర్థోపెడిక్ డాక్టర్ రామకష్ణ, లైఫ్ లైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భానుమతి బందం ఆధ్వర్యంలో ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తయింది. తొండంగి మండలం యర్రయ్యపేటకు చెందిన ఎం.జోసెఫ్ ఇంటి స్లాబ్ పైనుంచి జారి పడ్డాడు. ప్రమాదశావత్తు చేతి వేళ్లు తెగి పడ్డాయి. ఆయనను కాకినాడ లైఫ్ లైన్ ఆసుపత్రికి తరలించారు. దీంతో వైద్యులు ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించి, చేతి వేళ్లు కదిలేలా చేసారు. ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించిన వైద్యులకు పేషెంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకుల పాఠశాలలో జిల్లా జడ్జి తనిఖీ

ప్రజాశక్తి-పిఠాపురం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందజేసే భోజన నాణ్యతను పెంచి శానిటేషన్ మెరుగు పరచాలని పిఠాపురం లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, 12వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎ.వాసంతి అన్నారు. శనివారం ఆమె పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులు, వసతి గహాన్ని, గ్రంథాలయాన్ని పరిశీలించారు. చదువు, భోజనం, శానిటేషన్‌తో పాటు ఇతర ఆక్టివిటీస్ గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఔటర్ ఎంట్రీల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, వసతి గహం చుట్టుపక్కల లైటింగ్ ఏర్పాటు చేసి, గడ్డి, చెత్తా చెదారం తొలగించి పాములు, విషపు పురుగులు రాకుండా చూడాలని గురుకుల సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు పలు బాలిక, మహిళా రక్షణ చట్టాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థినులు బాగా చదువుకుని సమాజంలో ఉన్నతి స్థితికి చేరి కన్న తల్లిదండ్రులకు, మన సమాజానికి మంచి పేరు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట ప్యానల్ లాయర్లు డి.రమేష్ బాబు, కె.సత్యవేణి, సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ప్రిన్సిపల్ త్రివేణి, వైస్ ప్రిన్సిపల్ సత్యమాంబ పాల్గొన్నారు.

# సాగునీటిపై ఆశలు.. వంటింట్లో మంటలు..




ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రబీ సాగుకు నీటి ఎద్దడి తలెత్తడంతో రైతులు తమ ఆశలు ఆవిరవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదావరిలో డెడ్ఇన్ గ్రోయిన్ పనులు చేపట్టకపోవటంతో నీటి నిల్వ శాతం తగ్గిపోయిన విషయం విదితమే. మరో వైపు కాల్వల పూడికతీత, ఆధునీకరణ పనులు చేపట్టకపోవటంతో శివారుకు నీరు పారే పరిస్థితులు కన్పించడం లేదు. సాగునీటి సలహా మండలి సమావేశంలో రబీసాగుకు నీటి ఎద్దడి లేకుండా సాగునీరు అందిస్తామని అధికార యంత్రాంగం హామీ ఇచ్చిన విషయం విదితమే. అధికార యంత్రాంగం ఇచ్చిన హామీతో జిల్లా వ్యాప్తంగా రైతులు సాగు ఆరంభించారు. ప్రస్తుతం అనేక మండలాల్లో వరి పంట పొట్టదశలో ఉంది. ఈ పరిస్థితుల్లో కాల్వలలో నీటి సరఫరా మందగించింది. మరో వైపు ఎండలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. దీంతో పంట పొలాలకు సకాలంలో నీరందించకపోవటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు సానుకూలంగా స్పందించి సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. సాధారణంగా ఏప్రిల్ నెలలో కాల్వలకు నీరు సరఫరా నిలిపివేసి పూడికతీత పనులు చేపట్టడం పరిపాటి. ఈ పనులకు సంబంధించి ఫిబ్రవరి లేదా మార్చిలో టెండర్లు పిలుస్తుంటారు. ఈ ఏడాది టెండర్ల ప్రక్రియ ప్రారంభానికి నోచుకోకపోవటంతో రైతన్నలను ఆందోళనకు గురి చేస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం పూడికతీత, ఆధునీకరణ పనులపై దృష్టి పెట్టకపోతే ఎలా అనే ప్రశ్న తలెత్తుతోంది.

**గ్రాసిమ్ విస్తరణకు ప్రజల విముఖత**

గ్రాసిమ్ ఇండస్ట్రీస్ విస్తరణకు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ విజయవంతమయ్యింది. గతవారంలో బలబద్రపురం హైస్కూల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన విషయం విదితమే. ఈ కార్యక్రమం నిర్వహణ నేపధ్యంలో ముందు రోజు పోలీసులు పెద్ద ఎత్తున అక్కడ గ్రామంలో కవాతు నిర్వహించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. కాలుష్య కారకమైన గ్రాసిమ్ సంస్థ అక్కడి ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి విస్మరించిందని ప్రజలు గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజలు ధైర్యంగా తమ వాణిని వినిపించారు. స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పిస్తామంటూ ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని ప్రధాన కారణమని తెలుస్తోంది. అంతే కాకుండా గ్రాసిమ్ సంస్థ నిత్యావసరానికి 30 వేల టన్నుల బొగ్గును మండిస్తూ కాలుష్యానికి కారణమవుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా కాలుష్య నివారణకు ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదని కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ సంస్థకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు.

**మార్చిలోనే మొదలైన మంటలు**

ఏటా మేలో భానుడు తన ప్రతాపం చూపటం పరిపాటి. అయితే ఈ ఏడాది రెండు నెలల ముందుగానే మంటలు మొదలయ్యాయి. వాతావరణ శాఖ ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించిన విషయం విదితమే. ఉదయం 10 గంటల నుంచే ఎండ తీవ్రత క్రమ క్రమంగా పెరుగుతోంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సరాసరిన 38 డిగ్రీల సెల్సియస్ నమోదవుతోంది. మరో వైపు కనిష్ట ఉష్ణోగ్రతలు 21 డిగ్రీల సెల్సియస్ నుంచి 23 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితమవుతోంది. దీంతో రాత్రి వేళల్లో చలి తీవ్రత తగ్గడంలేదు. ఉష్ణోగ్రతలలో మార్పులు అనారోగ్యాలకు కారణమవుతోంది. ప్రతి ఐదు కుటుంబాలలో ఒకరికి జలుబు లేదా దగ్గు వంటి సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. దీంతో ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గడిచిన వారం రోజుల్లో గణనీయంగా ఔట్ పేషెంట్ల సంఖ్య పెరిగింది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను మరింత బలోపేతం చేసి నాణ్యమైన వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

**వంటింట్లో గ్యాస్ మంటలు**

బిజెపి ప్రభుత్వం మరో సారి గ్యాస్ ధరలు పెంచడంతో వంటిల్లు భగ్గుమంటోంది. ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే ధరల బండ మోపింది. తాజా పెంపుతో 14 కేజీల వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెరగటంతో సుమారు రూ.1,174కు చేరింది. వాణిజ్య సిలిండర్ ధర రూ.350 పెరగటంతో రూ.1769 నుంచి రూ.2,119కి చేరింది. జిల్లాలో నెలకు దాదాపు 7.50 లక్షల గ్యాస్ సిలిండర్ల వినియోగం ఉంటుందని ఒక అంచనా. దీంతో అక్షరాలా రూ.3.5 కోట్ల భారం పడిందని తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ల ధర పెంపు చిరువ్యాపారులకు గోరు చుట్టుపై రోకలి పోటులా మారిందని చిరు వ్యాపారులు వాపోతున్నారు. సామాన్యుల నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలు చేస్తున్నా అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి ప్రశ్నించిన దాఖలాలు కన్పించడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనసేన సైతం అదే బాటలో పయనించటం ఆ పార్టీ శ్రేణులను కలవరానికి గురి చేస్తోంది. సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు మాత్రమే నిత్యం ప్రజల్లో ఉంటూ ధరల పెరుగుదలను నియంత్రించాలని పోరాటాలు చేస్తున్నాయి.

## నేరాలు ఘోరాలు

### యానిమేటర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

భైరవపాలెం పంచాయతీ పరిధిలోని గంగా గ్రామైక్య సంఘం సభ్యులు శనివారం యానిమేటర్ గుర్రం వీరవేణిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఐక్య సంఘంలో 18 డ్వాక్రా గ్రూపు సంఘాలు ఉన్నాయి. ఈ గ్రూపులకు గుర్రం వీరవేణి యానిమేటర్‌గా పని చేస్తున్నారు. ఆమె ఈ గ్రూపుల నుంచి స్త్రీనిధి, సంఘం మూలనిధి (సిఐఎఫ్) నుంచి ఆర్థిక అవకతవకలకు పాల్పడి రూ.8 లక్షల సొమ్ము స్వాహా చేసినట్టు ఫిర్యాదు చేశారు.

### గంజాయితో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ ఇటుక బట్టీలు సమీపంలో 21 కేజీల గంజాయితో ముగ్గురు వ్యక్తులను శనివారం పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం వెస్ట్‌బెంగాల్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు స్థానిక ఇటుక బట్టీలలో కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వారిలో ఎక్కువ ధనార్జన చేయాలని దురుద్దేశంతో గంజాయి రవాణా చేస్తున్నట్టు ముందస్తు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు వారిపై ప్రత్యేక నిఘా పెట్టగా గంజాయితో పట్టుబడగా అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 21 కిలోల గంజాయిని స్థానిక తహశీల్దార్ ఐపి.శెట్టి, రావులపాలెం సిఐ ఎన్.రజినీకుమార్ సమక్షంలో స్వాధీన పరుచుకుని ముగ్గురుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్పై తెలిపారు.

### రూ.50 వేల బియ్యం సీజ్

ప్రజాశక్తి-కాకినాడ

పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణాకు సంబంధించి శనివారం మూడు కేసులను విచారించి, సీజ్ చేసిన రూ.50 వేల విలువైన సరుకును ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్టు కాకినాడ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తం పౌర సరఫరాల ఖాతాకు జమవుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6 ఎ ప్రకారం కేసులు నమోదు చేసి, జాయింట్ కలెక్టర్ వారి కోర్టు ముందుంచుతారు.

### పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వపై కేసు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పట్టణంలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో సుమారు ఆరువేల కిలోల పిడిఎస్ బియ్యంను ఎటువంటి అనుమతులు లేకుండా నిల్వచేసిన కేసులో గూడ శ్రీనివాసరావుపై సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం సాయంత్రం సివిల్ సప్లై డిటి మున్నంగి జోసెప్ కరణ్ ఆనంద్, రెవిన్యూ సిబ్బంది, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సిబ్బంది దాడులు చేసి 6000 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిల్వ ఉంచిన గూడ శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సివిల్ సప్లై డిటి జోసఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సిఐ దుర్గాప్రసాద్ తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మద్యం

### రూ.9 లక్షల మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

యానాం నుంచి తుని అక్రమంగా తరలిస్తున్న రూ.9 లక్షల విలువైన అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్టు ఎస్ఇబి ఎఎస్‌పి పి.శ్రీనివాస్ తెలిపారు. యానాం నుంచి భారీ స్థాయిలో అక్రమంగా మద్యాన్ని రవాణా చేస్తున్నట్టు వచ్చిన సమాచారంతో ఒక వ్యాన్‌లో తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. యానాంకు చెందిన నక్కల శ్రీనివాస్, పాయకరావుపేట మండలం పెంటకోటకు బొందు జోగిరాజు, డ్రైవర్లు ఉప్పలగుప్తం మండలం, భీమనపల్లికి చెందిన వల్లూరి వీరబాబు, పలివెల మణికంఠను అరెస్ట్ చేసినట్టు చెప్పారు.

### రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి మండలం కృష్ణంపాలెం జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. విజయవాడ నుంచి శ్రీకాకుళం తీర్థయాత్రలకు వెళ్తున్న భక్తుల టాటా మ్యాజిక్ వ్యాన్‌ను వెనకనుంచి హైటెక్ బస్సు ఢీకొనడంతో వ్యాన్లో ప్రయాణిస్తున్న ఐదుగురు గాయపడ్డారు. ఆ సమయంలో వ్యాన్‌లో తొమ్మిది మంది ఉన్నారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్ సహాయంతో గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై దేవరపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### రెండు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - పెరవలి, గోకవరం

పెరవలి ఎస్ఆర్ పెట్రోల్‌బంకు సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాకరపర్రుకు చెందిన బొక్కా వాసుదేవ్ (20), పంపన శ్రీరాములు శుక్రవారం రాత్రి 10:30 గంటల సమయంలో కాకరపర్రు నుంచి బైకుపై పెరవలి వైపు బయలుదేరారు. వారు పెట్రోల్ బంక్ సమీపానికి వచ్చేసరికి చీకటిలో నిలిపిన లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బైకు నడుపుతున్న వాసుదేవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన శ్రీరాములును వైద్యం నిమిత్తం తణుకులోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎం.సూర్యభగవాన్ తెలిపారు. గోకవరం మండలం కృష్ణునిపాలెం పంచాయతీ పరిధి వెంకటాపురం గ్రామానికి చెందిన పండా వెంకన్నదొర (50) శుక్రవారం రాత్రి రామన్నపాలెం వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో వెంకన్న దొర అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

### ఏడుగురికి కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి-కాకినాడ

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఏడుగురికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ ఎఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఉత్తర్వులను అందజేస్తున్న కలెక్టర్

### 18 ఏళ్ల లోపు పెళ్లి నేరం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్ల లోపు వివాహం చేయడం నేరమని జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు పేర్కొన్నారు. శేషాద్రి నగర్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'బేటీ బచావో- బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంచి సంబంధమని, మేనరికమని కారణాలతో ఆడుతూ పాడుతూ చదువుకునే వయసులో 18 ఏళ్లలోపు అమ్మాయిలకు వివాహం చేయడం సామాజికంగా, ఆరోగ్యపరంగా పలు సమస్యలకు కారణమన్నారు. చిన్న వయసులోనే గర్భం వస్తే ప్రసవ సమయంలో ప్రాణానికి ప్రమాదమని, పిల్లలు కూడా బలహీనంగా పుట్టే అవకాశం ఉందన్నారు. 18 ఏళ్లలోపు అమ్మాయికి వివాహం చేస్తే ఉభయ పక్షాలతో పాటు పెళ్లి కుదిర్చిన వారిని, పెళ్లికి హాజరైన వారికి మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉన్నందున బాల్య వివాహాలు చేయరాదని వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు


కల్యాణోత్సవాల్లో పాల్గొన్న ప్రజలు

### ఘనంగా మీసాల వెంకన్న కల్యాణోత్సవం

ప్రజాశక్తి - యానాం

మీసాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన యానాం వెంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా స్థానిక బాలాలయం వద్ద స్వామి వారి కళ్యాణాన్ని ప్రముఖ వేదపండితులు వాడపల్లి గోపాలాచార్యులు బ్రహ్మత్వంలో ఆలయ అర్చకులు, రుత్వికులు కనులపండువుగా జరిపించారు. చింతా వెంకట సుబ్బారావు కుమాంలు పూజల్లో పాల్గొన్నారు. యానాం ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, లక్ష్మీ స్నేహ దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు, మంగళ సూత్రాలు సమర్పించారు. పరిపాలనాధికారి మునిస్వామి దంపతులు, ఎస్‌పి రఘునాయగం, డిటి సత్యనారాయణ, కమిషనర్ కె.రామకృష్ణ పాల్గొన్నారు.

### నిషేధిత పొగాకు ఉత్పత్తుల సీజ్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఫుడ్ కంట్రోలర్ శ్రీనివాస్ తమ సిబ్బందితో డైరీ ఫారం సెంటర్‌లో ఉన్న కిరాణా షాపుల్లో శనివారం సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఫుడ్ ఇన్ స్పెక్టర్ నాగూర్ మీరా పలు రకాలైన పొగాకు సంబంధిత ప్యాకెట్లు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తుని పట్టణానికి చెందిన ఒక వ్యాపారి కాకినాడ సాంబమూర్తి నగర్‌కు చెందిన మరో వ్యాపారి సహకారంతో విమల్, జర్దా, మీరజ్, రాజా ఖైనీ వంటి పొగాకు సంబంధిత నిషేధిత ఉత్పత్తులను కర్ణాటకలో కొనుగోలు చేసి తునిలో నిల్వ చేస్తున్నారు. కాకినాడ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు సరఫరా చేస్తున్నారు.

### పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి- కరప

గురజానపల్లిలో పేకాట శిబిరంపై దాడి చేసినట్టు ఎస్ఐ నౌడు రామకష్ణ తెలిపారు. ఈ దాడిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. రూ.35 వేల నగదు, ఐదు బైకులను స్వాధీనం చేసుకుని జూదరులపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## పురుగు మందుల వాడకం తగ్గించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్



అవగాహన కల్పిస్తున్న జెడిఎ విజయకుమార్

రైతులు పురుగు మందుల వాడకాన్ని తగ్గించుకునేలా గ్రామాల్లో గ్రామ వ్యవసాయ సహాయ సంచాలకులు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్ సూచించారు. శనివారం సామర్లకోట వ్యవసాయ విత్తనోత్పత్తి అనుసరణీయ కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు వ్యవసాయ శాఖ ఎడిఎ జివి పద్మశ్రీ అధ్యక్షతన నిర్వహించిన పొలంబడి శిక్షణ కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడారు. దాళ్వా పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన చర్యలు, క్షేత్రస్థాయిలో పురుగులు మరియు తెగుళ్ల లక్షణాల గుర్తింపు మరియు వాటి అధిక నష్ట పరిమితి స్థాయి మిత్ర పురుగుల గుర్తింపు, వివిధ రకాల శత్రు పురుగులను అంతం చేసే మిత్ర పురుగుల అధ్యయనం, తెగుళ్ల మరియు పురుగుల ఉధతికి దోహదపడే వాతావరణ పరిస్థితులు, గట్లపై కలుపు నివారణ యొక్క అవశ్యకత గూర్చి వివరించాలన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. వరి పంటలో సమగ్ర సస్య రక్షణ సమగ్ర పంటల యాజమాన్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో సాగుచేస్తున్న పంట పొలాలను పరిశీలించి, ఆయా అంశాలపై గ్రూపుల వారీగా రివ్యూ చేసి జెడిఎ పలు సూచనలు ఇచ్చారు. ఎడిఎ పద్మశ్రీ, మండల వ్యవసాయ అధికారులు చీకట్ల సత్యనారాయణ, టివిఆర్.మణిదీప్, ఇమ్మిడిశెట్టి సత్య, హబ్ మేనేజర్ ఎంకెవి లక్ష్మి, ఎఇఒలు, మూడు మండలాలకు చెందిన విఎఎలు పాల్గొన్నారు.

### టిడిపిలో పలువురు నాయకుల చేరిక

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన బిసి నాయకులు ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో వారికి ఎంఎల్‌ఎ చినరాజప్ప పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి చురుకుగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ తనయుడు నిమ్మకాయల రంగనాథ్, పార్టీ నాయకులు చల్లా సత్యనారాయణ (బుజ్జి), పి.చంద్రశేఖర్, జి.గణేష్, కె.ముసలయ్య, పి.సత్తిబాబు, పి.రమణ, కె.శ్రీను, వి.శివ గణేష్, జి.రాజు, జి.సత్తిబాబు పాల్గొన్నారు.

### సువర్ణ ఇండియా బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-రాజోలు

ఎనిమిది సంవత్సరాలుగా న్యాయ పోరాటం చేస్తున్న సువర్ణ ఇండియా భాదితులకు న్యాయం చేయాలని సువర్ణ ఇండియా బాధితుల సంఘం అధ్యక్షుడు కాశీ వెంకట్రావు కోరారు. శనివారం రాజోలు అంబేద్కర్ భవనం నందు సువర్ణ ఇండియా బాధితుల సమావేశం జరిగింది. ఈ సంద్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఇప్పటికే రెండు సార్లు ఎపి సిఎం జగన్‌కు సువర్ణ ఇండియా బాధితులంతా మెమెరాండం సమర్పించామని అన్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులు స్పందించి ప్రభుత్వం సీజ్ చేసిన భూములను స్వాధీనం చేసుకుని సువర్ణ ఇండియా బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సువర్ణ ఇండియా బాధితుల సంఘం కార్యదర్శి కానూరి తులసీ రావు, కొంబత్తుల అనిల్, నాగాబత్తుల వెంకటరమణ, జి. కష్ట, జి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### స్పోర్ట్స్ సామగ్రి అందజేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక 41వ డివిజన్‌లోని యువతకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) భవాని ఛారిటబుల్ ట్రస్టు తరఫున ఆట వస్తువులు అందచేశారు. గతంలో ఈ డివిజన్‌లో పర్యటించిన సందర్భంలో స్థానిక యువకులు కంబాలపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న మున్సిపల్ మైదానంలో ఆడుకునేందుకు ఆట సామగ్రి, అమ్మ వారి ఆలయం వద్ద కూర్చునేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయలని కోరారు. వారి అభ్యర్థనపై స్పందించిన ఆదిరెడ్డి వాసు తమ ట్రస్టు ద్వారా ఆట వస్తువులు, సిమెంట్ బల్లలను సమకూర్చారు. ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు తామెప్పుడూ ముందుంటామన్నారు. తమ ట్రస్టు తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చుక్కా నూకరాజు, అన్నవరం, మళ్ల వెంకటరాజు, వింజమూరి సత్యనారాయణ, సింహా వెంకటేష్, వానపల్లి శ్రీనివాస్, మోతా పండు, దొండపాటి రాజు పాల్గొన్నారు.

### బిసి హాస్టల్‌లో ఆదిరెడ్డి తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక వై.జంక్షన్ సమీపంలోని బిసి బాలుర వసతిగృహంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు టిడిపి నాయకులతో కలిసి శనివారం తనిఖీ చేశారు. హాస్టల్‌లో సమస్యలు నెలకొన్నాయని, వసతిగృహం అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించడం లేదనే విషయాన్ని తెలుసుకున్న ఆయన దీన్ని సందర్శించారు. వంట గది, రీడిరగ్ రూమ్, మరుగు దొడ్లు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ అధికారులతో మాట్లాడి మూడు రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమస్యలు పరిష్కరించే వరకూ తమ పార్టీ నాయకులతో కలిసి వసతిగృహం వద్ద బైటాయిస్తామని హెచ్చరించారు. ఇటీవల ఒక విద్యార్థి సెలవు చీటీ ఇవ్వలేదని వార్డెన్ కొన్ని రోజులుగా అన్నం పెట్టడం లేదన్నారు. కిచెన్ అపరిశుభ్రంగా ఉందని, మరుగుదొడ్లకు తలుపుల్లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. రీడింగ్ రూమ్‌లో టైల్స్ చిధ్రమై విద్యార్థులు కూర్చోలేకపోతున్నారని, లైట్లు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. తమ భవాని ఛారిటబుల్ ట్రస్టు తరపున ఆదిరెడ్డి వాసు ట్యూబ్ లైట్లను సమకూర్చారు. ఆయన వెంట నాయకుల మజ్జి రాంబాబు, నక్కా దేవీవరప్రసాద్, మెహబూబ్ జానీ, ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి బొర్రా చిన్ని, మాజీ కార్పొరేటర్ కడలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

విజయవాడ స్మృతివనంలో అంబేద్కర్ కాంస్య విగ్రహం పక్కనే జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద జిల్లా నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెట్టే సృజనరావు మాట్లాడారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్ చేస్తూ ఈనెల 24న విజయవాడలోని గాంధీనగర్ ఐలాపురం కన్వెన్షన్ హాల్ వద్ద ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దళిత గిరిజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ యార్లగడ్డ వెంకటరత్నం, ఎస్.గిఫ్ట్‌బాబు, చీలి సురేష్, చెట్టే మధు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రికవరీ శాతం పెంపునకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

వివిధ సబ్ ప్లాన్ల ద్వారా మంజూరు చేసిన సబ్సిడీ లోన్ల బకాయిలు అధికంగా ఉన్నాయని, రికవరీ శాతాన్ని త్వరితగతిన వృద్ధి చేయాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.శామ్యూల్ సిబ్బందికి ఆదేశించారు. మండల కేంద్రంలోని డిఆర్‌డిఎ కార్యాలయంలో మండల ఇంచార్జ్ ఎపిఎ మందపల్లి ధనరాజు ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జి.ఉమాశ్రీ అధ్యక్షతన సమీక్షా సమావేశం శనివారం ఆయన నిర్వహించారు. ముందుగా సమావేశ ముఖ్య అంశాలు చర్చించారు. ప్రాజక్ట్ ప్రాధాన్యతా అంశాలైన జగనన్న తోడు, బ్యాంక్ లింకేజీ రుణాలు మొదలగు అంశాలలో లక్ష్యాలను, అచీవ్మెంట్ పై చర్చించారు. స్కూల్ డ్రాపౌట్ చిల్డ్రన్, బాల కార్మికులు, బాల్య వివాహాలు హరికట్టడంలో స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాల పాత్ర వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సిసిలు సుబ్బారావు, భీమరాజు, అకౌంటెంట్ కుమార్, గ్రామ సంఘం విఒఎలు పాల్గొన్నారు.


సాయం అందజేస్తున్న దాతలు

### బాలిక వైద్యానికి దాతల సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని గణేష్ కాలనీకి చెందిన ముద్రగడ్డ యేసు రాజు కుమార్తె అరుణ కుమారి ఇటీవల ఆనారోగ్యానికి గురైంది. బాలికను వైద్యం కోసం హైదరాబాదుకు తరలించగా డాక్టర్లు చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని, దీని నిమిత్తం రూ.4.50 లక్షలు వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. విషయం తెలుసుకున్న గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు రూ. 5 వేలు పెదపళ్ల సొసైటీ అధ్యక్షులు నెక్కంటి వెంకటరాయుడు రూ. 5 వేలు మొత్తం కలిపి శనివారం రూ.10 వేలు అందజేసి వారి కుటుంబాన్ని ఓదార్చారు.


విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులతో శ్రీనివాసరావు

### సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-మండపేట

విద్యార్థులు సృజనాత్మక నైపుణ్యాలతో బాటు సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవాలని ఇఎమ్‌బిపి డిఎం ఉదయకుమార్ అన్నారు. స్థానిక ఎస్‌విఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎంట్రీ ప్రిన్యూరల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రత్యేక శిక్షణ తరగతులను ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఇఎమ్‌బిపి డిఎం ఉదయకుమార్ శనివారం పరిశీలించారు. కార్యక్రమలో ట్రైనర్ ప్రసాద్, శ్రీనివాసరావు, ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ ఎల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### వేణుగోపాల స్వామి కల్యాణం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగరలో వేణు గోపాల స్వామి దివ్య కల్యాణం వైభవంగా జరిగింది. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఆలయ చైర్మన్ కట్టా రామచంద్రమూర్తి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంగర, పడమర ఖండ్రిక గ్రామాల యాత్రికులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్‌బిజె.రామలింగం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

సిఎం జగన్ పవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత గృహసారథులపైనే వుందని కౌన్సిలర్ మున్సిపల్ చీఫ్ విప్ వాడ్రేవు సాయి ప్రసాద్ అన్నారు. యనమదల గ్రామంలో కన్వీనర్లు గహ సారథులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సిఎం పని చేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు గహ సారథులను, సచివాలయ కన్వీనర్లను నియమించారన్నారు. ఇంటింటికి పథకాలు చేరేలా చూడాలని చెప్పారు. అందుకు అందరూ సమిష్టిగా కషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పంపన వెంకట రమణ, ఎంపిటిసి సభ్యుడు రామకష్ణ, కన్వీనర్లు కుక్కల గోవిందు, పెయ్యల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు టిడిపి తరుపున కృషి చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 39వ డివిజన్‌లో వాంబే గృహాలను టిడిపి నాయకులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలను ఏకరువుపెట్టారు. సక్రమమైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. సెప్టిక్ ట్యాంకుల సమస్యలను కూడా ఆయన దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ మహిళలు విన్నవించిన సమస్యలను నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆయన వెంట నాయకులు బుడ్డిగ రాధాకృష్ణ, టిడిపి డాక్టర్స్ సెల్ అధ్యక్షులు యాళ్ల ప్రదీప్, మాజీ కార్పొరేటర్ గొర్రెల రమణి తదితరులున్నారు.